Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# అభ్యుదయ సాహిత్య వాదిగా శ్రీశ్రీ

డా. పెరుగుపల్లి బలరామ్

తెలుగు ఉపాధ్యాయులు

MPPS BC SIRIGIRIPADU

prabala.bk@gmail.com

cell - 9676636816

వ్యాస సంగ్రహం :

తెలుగు సాహిత్యంలో అభ్యుదయ కవిత్వానికి శ్రీశ్రీ పర్యాయ పదం సమాజంలో మార్పును కోరుకుంటూ, అణచివేతకు గురవుతున్న శ్రామిక వర్గం పక్షాన నిలబడి తన కవిత్వంతో వారి పరిస్థితిని లోకానికి తెలియజేసిన తీరు సామాజిక చైతన్యం,మార్క్సిజాన్ని ,సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించడం ధనస్వామ్య వ్యవను మొదలైన విషయాలను ఈ వ్యాసం ద్వారా తెలియజేయడమే ఉద్దేశం.

**కీలకపదాలు** : మార్క్సిజం,సామ్రాజ్య వాదం,విప్లవం,చైతన్యం,అభ్యుదయం,ప్రతిఘటన,తాత్త్వికత.

**ఉపోద్ఘాతం:**

అభ్యుదయం అను పదానికి పురోగమనం, ప్రగతి అని అర్థం. మార్క్సిజాన్ని, భౌతిక వాదాన్ని, వాస్తవిక వాదాన్ని దృష్టిలో ఉంచుకొని పీడించబడే వాళ్ళు, పీడించేవాళ్ళు ఉన్న ఈ వర్గ సమాజం పోవాలనుకోవడమే అభ్యుదయవాదం, అందుకోసం జరిగే పోరాటాన్ని ప్రతిబింబిస్తూ రాసేది అభ్యుదయ సాహిత్యం. అభ్యుదయవాదం విప్లవాత్మకమైనది. ఇతివృత్తంలోనూ, భావనలోనూ, ఛందస్సులోనూ, శిల్పంలోనూ, తాత్త్వికతలోనూ పూర్తిగా కొత్తదారులు తొక్కింది. "ప్రజలే చరిత్ర నిర్మాతలు" అన్న సిద్ధాంతానికి తాత్విక పునాదే అభ్యుదయం.

అభ్యుదయ సాహిత్యం చైతన్యవంతమైనది. వాస్తవికత, సుందరత తాత్వికతలు దానికి పునాదులు అభ్యుదయ పదాన్ని మొట్టమొదట వాడినవాడు శ్రీశ్రీ.

మానవుడు తన మంచి చెడ్డలకు తానే బాధ్యుడు. ఆకలి, అజ్ఞానం, దారిద్రం ఇలాంటి వాటికి సంఘంలోని ఆర్థిక అసమానతలు, ఉత్పత్తి పంపిణీలోని అసమానతలు మొదలగు వాటిని మార్చివేస్తే మానవుడు విముక్తి పొంది మహోన్నతుడు అవుతాడు. ఈ సంఘంలో తను అనుభవిస్తున్న దుస్థితులను చక్కదిద్దుకునే శక్తి తనకుంది. కాని తగిన చైతన్యం లేదు. ఆ చైతన్యాన్ని అందించటమే అభ్యుదయం చేసే పని.అభ్యుదయ వాద దృక్పథాన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఎప్పటికప్పుడు నిర్ణయించే సైన్సు, ఆర్థిక వ్యవస్థ, రాజకీయ, జాతీయ, అంతర్జాతీయ, సాంఘీక పురోగామి శక్తులకు కూడా ఇది వ్యతిరేకం.

మారేది మార్పించేది
పాడేది పాడించేది
మును ముందుకు నడిపించేది
పెను నిద్దుర వదిలించేది

సమాజాన్ని కదిలించేది మార్పించేది ముందుకు సాగించేది, ప్రజల్లో ఉన్నటువంటి భావాలను తొలగించి చైతన్యవంతం చేసేది అభ్యుదయం. ప్రజానికంలో బహుళ సంఖ్యాకులైన కార్మిక, కర్షకుల శ్రేయస్సాధన, వారి ప్రయోజనాలను కాపాడే సాహిత్యదృష్టి అభ్యుదయ సాహిత్యోద్యమ ధ్యేయం.

**లక్షణాలు :**

1) భావ కవిత్వంపై తిరుగుబాటు

2) సామాజిక చైతన్యం

3) మార్క్సిజాన్ని పునాదిగా చేసుకొని రచించటం

4) వస్తువు ప్రాధాన్యత గుర్తించటం

5) వాస్తవిక దృక్పథం రచనలలో కనిపించటం

6) మానవతా వాదం రచనలలో కనిపించటం

7) ప్రగతిశీల మార్గం ఆశించటం

8) సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించడం

9) ఫాసిస్టు దురాక్రమణను సాహిత్యం ద్వారా ప్రతిఘటించటం

10) లౌకిక తత్వాన్ని పెంపొందించే సాహిత్య సృష్టి చేయటం

11) ప్రజల జీవితాలతో పెనవేసుకుపోయిన కళారూపాలను స్వీకరించటం.

ఇవి అభ్యుదయ లక్షణాలు

**మహాప్రస్థానంలో అభ్యుదయ దృక్పథం ?**

అభ్యుదయ కవిత్వాన్ని సంపూర్ణంగా ప్రతిబింబించిన కవితా సంపుటి మహాప్రస్థానం. ఇందులో కవితా ఖండికలు, మహాప్రస్థానం, దేశచరిత్రలు, జగన్నాధుని రథచక్రాలు ఈ మూడు ముఖ్యంగా మహాప్రస్థానంలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సమాజ పరివర్తనను కాంక్షించే విధంగాను ఒక రకమైన ప్రవాహవేగాన్ని సాధించటం కనిపిస్తుంది. ఇందులోఅభ్యుదయ శక్తుల సమీకరణ జరిగింది.

మహాప్రస్థానం కవితలో మరో ప్రపంచ స్ఫూర్తి చిత్రింపబడింది.శ్రీశ్రీ మార్క్సిజం దృక్పథంతో చరిత్రను సమీక్షిస్తూ చరిత్ర అంటే ఏమిటి? ఏ ఏ రూపాలు ఎలా తీసుకుంటుందో, ఏది నిజమైన చరిత్ర కాదో చరిత్ర నుంచి ఉద్భవించే శక్తులు సామాజిక ధర్మాన్ని ఏ రీతిగా మారుస్తాయో, ఏ నిజాలు మనం గుర్తించాలో "దేశచరిత్రలు"లో సామాజిక గతి క్రమంలో, చారిత్రక పరిణామ దశలలో మార్క్స్ సిద్ధాంతాలను సమన్వయ పరిచాడు.

"నరజాతి చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకు తినటం"

చరిత్ర మొత్తంలో ఏమీలేదని ఉన్న చరిత్ర అంతా దరిద్రులకు భూస్వాములు, పెట్టుబడిదారులు కాల్చుకుతినే చరిత్ర ఉందని చెప్పాడు.

"బలవంతుల దౌర్జన్యాలూ
ధనవంతుల పన్నాగాలూ
ఇంకానా! ఇకపై చెల్లవు"

ఇన్ని రోజులు జరిగినటువంటి మోసం, బలవంతులు బలహీనులపై చేసే దౌర్జన్యాలు ధనవంతుల పన్నాగాలు ఈ క్షణం నుంచి చెల్లవు, ప్రజలు చైతన్యవంతులౌతున్నారు కాబట్టి ఇక నుంచి మీ ఆటలు సాగవు అని అంటున్నాడు కవి.

ఏ యుద్ధం ఎందుకు జరిగిందో, ఏ రాజ్యం ఎన్ని సంవత్సరాలు పరిపాలించిందో తారీఖులు, దస్తావేజులు ఇవికాదు చరిత్ర అంటే

"నైలునది నాగరికతలో
సామన్యుని జీవనమెట్టిది?
తాజ్‌మహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కులాలెవరు
సామ్రాజ్యపు దండయాత్రలో
సామాన్యుల సాహసమెట్టిది?
ప్రభువెక్కిన పల్లకి కాదోయ్
అది మోసిన బోయి లెవ్వరు"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఒక సగటు మనిషి జీవితం ఏ విధంగా ఉంది, తాజ్‌మహల్ కట్టించిన వాడుకాదు దానికి రాళ్ళెత్తిన కూలీలు ఎవరు? యుద్ధంలో ఎవరు గెలిచారో అన్నది కాదు అందులో సామన్యుని సాహసం ఎటువంటిది? పల్లకి మోసిన బోయిలు ఎవరు? వీరందరిది చరిత్ర. చరిత్రంటే రాజులు రాజ్యాలు కాదు అని అభ్యుదయంతో ఆలోచించి సగటు మనిషియొక్క జీవితమే చరిత్ర అని చెప్పాడు.

కవిత్వంలోనూ, జీవితంలోనూ సంప్రదాయానికి మార్పుకు మధ్య ఎడతెగని పోరాటం సాగుతూనే ఉంటుంది. సంప్రదాయానికి, మార్పుకోరే విప్లవానికి మధ్య నిరంతరం జరిగే సంఘర్షణను వేగవంతం చేసే కవిత ఆవిష్కృతమైంది.

"మహాప్రస్థానం"లో

"మరో ప్రపంచం మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది
పదండి ముందుకు పదండి త్రోసుకు
పోదాం పోదాం పై పైకి"

అందర్ని చైతన్యవంతం చేస్తూ మరో ప్రపంచం కొరకు ముందుకు సాగాలని చెప్తున్నాడు కవి. సమాజంలో వయస్సు మళ్ళిన సోదరులను పక్కకునెట్టి, నెత్తురుమండే శక్తులు నిండే సైనికులై కదిలే యువలోకానికి ఎదురయ్యే ఎడారులు, నదీనదాలు, కొండలు, వాటిని అధిగమించి మరో వాదానికి చేరే స్థితి చిత్రమైంది.

శ్రీశ్రీ తన రచనలను పీడిత వర్గాల క్షేమానికి వినియోగిస్తారని ప్రతిజ్ఞ చేస్తాడు.ధనస్వామ్య వ్యవస్థలో పరస్పర వైరుధ్యాలే దాని పతనానికి కారణమవుతాయని తరువాత అంతకన్నా న్యాయబద్ధమైన, సామ్యసిద్ధమైన వ్యవస్థ ఏర్పడుతుందని చేసిన జోస్యం ఫలోన్ముఖానికి వస్తుందన్న ప్రగాఢ విశ్వాసమే "జగన్నాధుని రథచక్రాలలో" కనిపిస్తుంది.

"భ్రష్టులార!
భ్రష్టులార!
బాధ సర్పదుష్టులార!
ఏడవకండేడవకండి!
వస్తున్నా యొస్తున్నాయి
జగన్నాథ,
జగన్నాథ,
జగన్నాథ రథచక్రాల్"
అని ధైర్యమిస్తూ, ఊరడిస్తూ
"ఈ స్వప్నం నిజమౌతుంది

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(1), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఈ స్వర్గం ఋజువవుతుంది”

అని భవిష్యత్తును ప్రకటిస్తాడు."మానవుడే నా సందేశం, మనుష్యుడే నా సంగీతం" అని ఎలుగెత్తి చాటిన కవి శ్రీశ్రీ. అప్పుడే పుట్టిన శిశువు నుండి, ముగ్గు బుట్టవంటి తల 'భిక్షువర్షీయసి' వరకు అందరూ కనిపిస్తారు ఆయన కవిత్వంలో.

ఈ శతాబ్దం నాది అని సగర్వంగా ప్రకటించి, తెలుగు సాహిత్యాన్ని భూమార్గం పట్టించి, భూకంపం పుట్టించిన మహాకవి శ్రీశ్రీ.

**ఉపసంహారం :** తెలుగు సాహిత్య చరిత్రలో అభ్యుయ కవిగా శ్రీశ్రీ చెరగని ముద్ర వేశారు. శ్రీశ్రీ రతనల ద్వారా ఆతని వ్యక్తిత్వం పాఠకలోకానికంతటికీ సుపరిచితమే,తన సమకాలిక కవులు ఇంకా సంప్రదాయ కవిత్వ పద్ధతులను ఆచరిస్తుంటే శ్రీశ్రీ తన రచనలలో నూతన వస్తువులను,పదప్రయోగాలు అవలంబిస్తూ ఆదర్శంగా నిలవడమేకాక ఈ దశాబ్దంనాది అని గర్వంగా ప్రకటించాడు. శ్రీశ్రీ సామాజిక సమస్యలపై కలంతో పోరాటం సలిపి తాడిత పీడిత జనం పక్షాన తన గొంతుకను వినిపించిన దార్శనికుడు, ఆకాశాన విహరిస్తున్న కవితావస్తువును భూమార్గం పట్టించి అభ్యుదవాదిగా శ్రీశ్రీ నిలిచిపోయారు అనడంలో సందేహంలేదు.

ఆధారగ్రంథం : -

1.మహాప్రస్థానం వచన కవితా సంపుటి

2.మహాకవి శ్రీశ్రీ బూదరాజు రాధాకృష్ణ

3.తెలుగు సాహిత్యచరిత్ర పింగళి లక్ష్మీకాంతం